# India-China meeting of Army Commanders on June 06,2020

June 07, 2020

---

## 06 జూన్ 2020న భారత్-చైనా ఆర్మీ కమాండర్ల సమావేశం

జూన్ 07, 2020

భారత్-చైనా సరిహద్దు వెంబడి ప్రాంతాల్లో పరిస్థితిని చక్కదిద్దేందుకు గత కొద్ది వారాలుగా భారత్ మరియు చైనా తమ దౌత్య మరియు మిలిటరీ మార్గాల ద్వారా సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకుంటున్నాయి.

లేహ్‌కు చెందిన కార్ప్స కమాండర్ మరియు చైనా కమాండర్ మధ్య 6 జూన్ 2020న ఛుషూల్-మోల్డో ప్రాంతంలో ఒక సమావేశం జరిగింది. సానుకూల మరియు స్నేహపూర్వక వాతావారణంలో ఈ భేటీ జరిగింది. ద్వైపాక్షిక సంబంధాలు మొత్తం వృద్ధి చెందం కోసం భారత్-చైనా సరిహద్దు ప్రాంతాల్లో శాంతి మరియు ప్రశాంతత అత్యవసరమంటూ నాయకుల మధ్య కుదిరిన ఒప్పందాన్ని దృష్టిలో పెట్టుకొని అలాగే వివిధ ద్వైపాక్షిక ఒప్పందాలకు అనుగుణంగా సరిహద్దు ప్రాంతాల్లో పరిస్థితిని శాంతియుతంగా పరిష్కరించుకోవాలని ఇరు పక్షాలు అంగీకరించాయి.

ఉభయ దేశాల మధ్య దౌత్య సంబంధాలు నెలకొల్పబడి 70వ వార్షికోత్సవం జరుపుకుంటున్న విషయాన్ని ఇరు పక్షాలు ప్రస్తావించాయి అలాగే సత్వర పరిష్కారం ద్వారా సంబంధాలను మరింత పెంపొందించుకోవడానికి వీలవుతుందని అంగీకరించాయి.

దీనికి అనుగుణంగా, పరిస్థితిని పరిష్కరించుకోవడం మరియు సరిహద్దు ప్రాంతాల్లో శాంతి ఇంకా ప్రశాంతతను నెలకొల్పేందుకు ఇరు పక్షాలు తమ మిలిటరీ మరియు దౌత్య పరమైన సంప్రదింపులను కొనసాగించనున్నాయి.

**న్యూఢిల్లీ**
**జూన్ 07, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.